క్లుప్తంగా

క్రికెట్ క్లబ్ ప్రారంభం

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని వైఆర్‌పీ ఫౌండేషన్ కార్యాలయంలో నూతనంగా క్రికెట్ క్లబ్‌ను బుధవారం ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ యామ దయాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు క్రికెట్‌లో మెళకువలు నేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకుడు బొమ్మపాల గిరిబాబు, కోచ్ మద్ది కరుణాకర్, గణేష్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న జనార్దన్‌రావు

నల్లగొండ: నల్లగొండ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుడు నీలం నాగేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందారు. బుధవారం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి జనార్దన్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అసోసియేషన్ తరఫున రూ.36,841 ఆర్థికసాయం అందజేశారు.

మండల కన్వీనర్‌గా పాపయ్య


నియామకపత్రం అందజేస్తున్న నర్సింహ

మర్రిగూడ: టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా దామెర పాపయ్య నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుషిపాక నర్సింహ బుధవారం పాపయ్యకు నియామకపత్రం అందజేశారు. కో కన్వీనర్‌గా వడ్డె సైదులు, కమిటీ సభ్యులుగా లపంగి కృష్ణ, వడ్డె నరేష్, దుబ్బ నర్సింహ, వర్కాల యాదయ్య, ఎడ్ల రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పల్లె మల్లేష్, రవి పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెంలో బుధవారం ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు బోధనం వెంకటరెడ్డి వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. అంతకు ముందు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి, సురెడ్డి సరస్వతి, డా. పుల్లారావు, శశిధర్, రాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

చిట్యాల: దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని చిట్యాల మండలం ఏపూరు గ్రామ సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏపూరు జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీయూపీఎస్ విద్యార్థులకు దివీస్ లాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా మందులు, స్కూల్ బ్యాగులు, సాండిల్స్‌ను సర్పంచ్ అందజేశారు. పేరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. దివీస్ సీఎస్‌ఆర్ ఇన్‌చార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఉపాధ్యాయులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫణికుమార్, కాలం నారాయణ రెడ్డి, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, ఎంఈఓ అరుంధతి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎండీ గులాం రబ్బానీ, ప్రధానోపాధ్యాయులు నరసింహానాయక్, అరుణ శ్రీ, గాదె వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

నల్లగొండ టూటౌన్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలోని ఫూలే విగ్రహం వద్ద సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, నల్ల సోమమల్లయ్య, కంది సూర్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, నకిరేకంటి కాశయ్యగౌడ్, చిక్కుళ్ల రాములు, నిమ్మనగోటి కృష్ణయ్య, చొల్లేటి రమేష్, ఎల్లంరాజు, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం, ఉద్యోగ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, సదాలక్ష్మి, శంకరదుర్గ, వంగూరు నారాయణయాదవ్, మునాసు వెంకన్న, కె. పర్వతాలు, గుండు వెంకటేశ్వర్లు, పాలడుగు నాగార్జున, పందుల సైదులు గౌడ్ పాల్గొన్నారు.

మహిళా లోకానికి సావిత్రీబాయి ఆదర్శనీయం

నల్లగొండ టూటౌన్: పితృస్వామిక వ్యవస్థకు, పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా ఉద్యమించిన దేశ తొలితరం ఉద్యమకారిని సావిత్రీబాయి ఫూలే మహిళా లోకానికి ఆదర్శనీయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన సావిత్రీబాయి జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బికారు మల్లేష్, సయ్యద్ ఖాసీం, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, ప్రభావతి, ఎండీ. సలీం, రమణారెడ్డి, రెమిడి పరుశరాములు, కోడిరెక్క మల్లన్న, బొట్టు శివకుమార్, రాధిక, వరుణ, మంజుల పాల్గొన్నారు.

నకిరేకల్ : సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నలగాటి ప్రసన్నరాజ్, సోమ యాదగిరి, నడికుడి వెంకటేశ్వర్లు, చౌగోని సైదులు, దైద పరమేషం, రాచకొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


నకిరేకల్: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నార్కట్‌పల్లి: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సహచర ఉపాధ్యాయులు


గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లిలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థులు


చిట్యాల : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌ఐ, ఉపాధ్యాయులు


నకిరేకల్: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల తాజేశ్వర్, ఆదిమల్ల శ్రీనివాస్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే జయంతిని చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ ఇరుగు రవి, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం కే.కరుణాకర్‌రెడ్డి పాల్గొని సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, రాధిక, రేవతి, ఇందిరా, కవిత, సైదులు, శైలజ, వనజ, మంజుల పాల్గొన్నారు. అదేవిధంగా వెలిమినేడు గ్రామంలో సావిత్రీబాయి జయంతిని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లం మహేష్, అర్రూరి శ్రీను, నెల్లికంటి నర్సింహ, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, అర్రూరి నర్సింహ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం హిమజ, శంకర్, వెంకట్‌రెడ్డి, నర్సింహ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించి మెమోంటో అందజేశారు. టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు పులిపాటి పరమేశ్వరి, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి జ్యోతి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.యాదయ్య, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, గంగాభవాని, నాగమణి, సునీత, శోభ, లిఖిత, స్వాతి, హారిక, శారద, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సాయిరాం, నరసింహ, మల్లేశం, వెంకటేశ్వర్లు, రాణి విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నకిరేకల్ : బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నకిరేకల్‌లో నియోజకవర్గ స్థాయిలో సావిత్రీబాయి ఫూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా సన్మానించారు. ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, ఎంఈఓ నాగయ్య, పూజర్ల శంభయ్య, సంఘం నియోజవర్గ అధ్యక్షుడు మారుపాక నర్సయ్య, ఆయా మండలాల అధ్యక్షులు వెంకటరమణ, జాల రమేష్, ప్రతినిధులు చిక్కుళ్ల సుధాకర్, కప్పల యాదయ్య, లగిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ధర్నా


నార్కట్‌పల్లిలో ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంతో మహిళలు ఆటోల్లో ప్రయాణం చేయకపోవడం వల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఆటో కార్మికులు ఆటోలతో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆటో కార్మికులకు న్యాయం చేసి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బింగి జానయ్య, మునుకుంట్ల గణేష్, వాకిటి జానయ్య, మారయ్య, శిగ కరుణాకర్, ఊయల శ్రవణ్, ఖమ్మంపాటి పరమేష్, లింగాల రమేష్, ఆమనగంటి వెంకన్న, కొరివి రమేష్, పాశం సంతోష్‌రెడ్డి, బుర్రి రమేష్, నరసింహరావు, లింగయ్య, రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ ఆదిరెడ్డి జన్మదిన వేడుకలు


ఆదిరెడ్డికి కేక్ తినిపిస్తున్న పట్టణవాసులు

నల్లగొండ: జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సీఐ ఆదిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంగాల అనిల్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, మందడి మధుసూదన్‌రెడ్డి, రఫీ, నవీన్‌కుమార్, ఏవో వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, శ్యామ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలి

చిట్యాల: పేదలకు సంక్షేమ పథకాలను పకడ్బందీగా అందించేందుకుగాను అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారి మండల పరిషత్ సమావేశానికి హాజరైన వేముల వీరేశాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు సన్మానించారు.

చర్చించిన అంశాలివే..

తాళ్ళవెల్లెంల, గుండ్రాంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ఎంపీటీసీలు వడ్డెపల్లి లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యుడు మోసీన్ కోరగా.. వెంటనే సర్వే చేయిస్తామని తహసీల్దార్ జి.దశరథ పేర్కొన్నారు. గొర్రెల పథకంలో డీడీలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలని వెలిమినేడు-2 ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, పెద్దకాపర్తిలో పశువుల ఆస్పత్రిలో సిబ్బందిని నియమించాలని ఆ గ్రామ ఎంపీటీసీ ముద్దసాని సీతారమణారెడ్డి కోరారు. పశు వైద్యాధికారి అమరేందర్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీపై ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని, పశువుల ఆస్పత్రిలో సిబ్బంది ఖాళీలపై ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు. శ్మశానవాటికల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని బొంగోనిచెర్వు సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, లోటల్టేజీ సమస్య పరిష్కరించాలని తాళ్ళవెల్లెంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, వెలిమినేడులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ కోరారు. ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ శ్మశానవాటికలకు విద్యుత్ సౌకర్యానికి డీడీలు కట్టాలని, లోటల్టేజీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. మిషన్ భగీరథ పనుల్లో నల్లా కనెక్షన్లు ఇవ్వలేదని, గ్రామాల్లో తవ్విన సీసీ రోడ్లకు మరమ్మతులు చేయలేదని వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, తాళ్ళవెల్లెంల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎలికట్టె ఎంపీటీసీ గోలనుగొండ దశరథలు ప్రశ్నించగా.. తగిన చర్యలు తీసుకుంటామని ఏఈ అరుణ్‌కుమార్ తెలిపారు. వట్టిమర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీధి లైట్లు మరమ్మతులకు గురయ్యాయని, మరలా లైట్స్ ఏర్పాటు చేయడం లేదని సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. వీధి లైట్ల నిర్వహణ ప్రస్తుతం తమ పరిధిలో లేదని పీఆర్‌ఏఈ శంకర్‌బాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి. లాజర్, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

సాక్షి కథనంపై చర్చ..

మండల పరిషత్ సమావేశాలు జరుగుతున్న తీరును బుధవారం సాక్షి దినపత్రికలో 'నామమాత్రంగా సర్వసభ్య సమావేశాలు' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీపీ సాక్షి పత్రికలో వచ్చిన కథనంపై మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశాలు పూర్తయ్యే వరకు బయటకు వెళ్లకూడదని సూచించారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు, 12 మంది సర్పంచ్‌లు, 10 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్

నకిరేకల్ : మున్సిపాలిటీలోని ఒకటో వార్డు కౌన్సిలర్ కందాల భిక్షంరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఆధార్ కేంద్రానికి ఎమ్మెల్యే

నకిరేకల్ : ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం తన ఆధార్ కార్డు నవీకరణ కోసం నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఉన్న ఆధార్ కేంద్రానికి వచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న ప్రజలు తమ ఆధార్ నవీకరణ కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తమ ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం.. సంబంధిత జిల్లా ఆధార్ కేంద్ర అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. మొబైల్ ఆధారిత ఆధార్ సెంటర్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రద్దీ దృష్ట్యా తన ఆధార్ కార్డును నవీకరణ చేయించుకోకుండానే వెనుదిరిగారు

ఎమ్మెల్యేకు సన్మానం

చిట్యాల: పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బుధవారం మేడిశెట్టి ఉమాశంకర్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సన్మానించారు. గజ్జల భాస్కర్, మిర్యాల జగన్నాథం, సత్యనారాయణ, కలకుంట్ల రవి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రంగా కోటిలింగం, ప్రొద్దుటూరు జయశంకర్, రంగా వీరయ్య, ఉప్పల విజయకుమార్, రంగా వీరయ్య, కంచర్ల ఈశ్వరయ్య, కాచం రమేష్, రాజాశంకర్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన జట్లకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డు

మర్రిగూడ: మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో బుధవారం నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. మండల కేంద్రంలోని భారత్, హెచ్‌పీ పెట్రోల్ బంక్‌ల్లో మంగళవారం సాయంత్రం వరకు పెట్రోల్, డీజిల్ పూర్తిగా ఖాళీ అయ్యింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


మర్రిగూడలో మూసివేసిన భారత్ పెట్రోల్ బంక్

ప్రజా పాలనతోనే సమస్యలు పరిష్కారం

కేతేపల్లి: ప్రజా పాలనతోనే క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారమవుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని కొర్లపహాడ్, ఇనుపాముల గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచులు ఎడ్ల పార్వతమ్మ, జాల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు ఎడ్ల సంధ్య, బొజ్జ సుందర్, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ, పీఆర్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈలు సంపత్‌కుమార్, మౌనిక, పాల్గొన్నారు.


కేతేపల్లి: కొర్లపహాడ్ గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ రూరల్: చెన్నారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్: ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీలు పొందేందుకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, చెర్వుఅన్నారం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహయాదవ్, సర్పంచ్‌లు సుంకరబోయిన వెంకన్న, వనం సైదమ్మ, నంద్యాల చైతన్య ఎంపీడీఓ పి.సునిత, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, డీటీ సుకన్య, రెడ్డిపల్లి సాగర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

రేషన్ కార్డు దరఖాస్తులు నిరంతర ప్రక్రియ

నార్కట్‌పల్లి : రేషన్ కార్డు కోసం అర్హులైన ప్రతిఒక్కరు నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలకు తెలియజేశారు. బుధవారం మండలంలోని బి వెల్లంల, చిన్నతుమ్మలగూడెం, జువ్విగూడెం, నక్కలపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహించారు. బి వెల్లంల గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీఓ జి యాదగిరి, తహసీల్దార్ పద్మ, సూపరింటెండెంట్ ప్రదీప్, మోహన్, గిరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి, ధర్మయ్య, స్వామి, యాదయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో 2551 దరఖాస్తులు

నార్కట్‌పల్లి మండలంలో బుధవారం బి వెల్లంల, చిన్నతుమ్మలగూడెం, జువ్విగూడెం, నక్కలపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించగా 2551 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ యాదగిరి తెలిపారు. బి వెల్లంలలో 810, చిన్నతుమ్మలగూడెం -658, జువ్విగూడెం- 434, నక్కలపల్లి- 649 దరఖాస్తులను గ్రామ స్థాయి అధికారులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

లిఫ్ట్ పూర్తి చేయకుంటే ఎన్నికల్లో పోటీకి దూరం

నకిరేకల్ : అయిటిపాముల లిఫ్ట్ పనులను జనవరి 2025లోగా పూర్తిచేసే బాధ్యత తనదేనని, పూర్తి చేయకపోతే మరోసారి ఎన్నికల్లో పోటీ చేయనని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంతోపాటు, నకిరేకల్ మున్సిపాలిటీలోని 1,2,11,20వ వార్డుల్లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. లిఫ్ట్ మేమే తెచ్చామని చెప్పుకున్న గత పాలకులు జీవో కాపీలు తీసుకురావాలని, ఈ నెల 10వ తేదీలోగా వాటిపై నకిరేకల్‌లో ఇందిరాగాంధీ బొమ్మ వద్ద చర్చకు తాను సిద్ధమని సవాలు విసిరారు. గత పాలకులు లక్ష ఎకరాలకు నీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే పూర్తి చేసినట్లు ప్రకటించుకున్నారని ఆరోపించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, వైస్ ఎంపీపీ గోర్ల సరిత వీరయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, ఉమారాణి, చౌగోని రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ: రాంరెడ్డిపల్లిలో ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్


ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి

ప్రతి కుటుంబానికి దరఖాస్తులను అందించాలి

నల్లగొండ రూరల్: ప్రతి కుటుంబానికి ప్రజాపాలన దరఖాస్తులు అందించాలని నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. బుధవారం నల్లగొండ మండలంలోని చెన్నారం గ్రామంలో తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించిన అనంతరం మాట్లాడారు. దరఖాస్తులో కుటుంబంలో ఒకరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పెడితే సరిపోతుందన్నారు. ఆధార్ లేకపోయినా దరఖాస్తులు చేసుకోవచ్చని, అధికారులు విచారణకు వచ్చినప్పుడు చూపితే సరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పునూతల వెంకన్నయాదవ్, ఎంఈఓ అరుంధతి, ఏఈఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సరితాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలో..

నల్లగొండ టూటౌన్ : ఆరు గ్యారంటీల పథకాల కోసం ప్రజలందరూ వార్డుల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డుల కోసం ఎలాంటి నమూనా దరఖాస్తులు లేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందాలి

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న అభయహస్తం ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందేలా చూడాలని నల్లగొండ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. మండలంలోని సర్వారం, తిప్పర్తి గ్రామపంచాయతీల్లో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ గ్రామసభల్లో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, తిప్పర్తి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రొట్టెల రమేష్, సర్వారం సర్పంచ్ ప్రవీణ్, మహేందర్‌రెడ్డి, పల్లె ఎల్లయ్య, జూకూరి రమేష్, ముత్తినేని శ్యాంసుందర్, జాకటి మోష, కిన్నెర అంజి, రహీం పాల్గొన్నారు.

మునుగోడు: అభయ హస్తం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల దరఖాస్తులను మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, సూపరింటిండెంట్ విజయభాస్కర్, ఎంపీఓ సుమలత పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి, అజ్జలాపురం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలనలో అధికారులు 1412 దరఖాస్తులను స్వీకరించారు. గత నెల 28 నుంచి మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 9,621 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, డీటీ జూటూరు తారకరామన్, సూపరింటిండెంట్ యాకుబ్, ఎంపీఓ యూసుఫ్, ఆర్ఐ బషీర్, ఏపీఎం హరి, ఏపీఓ వెంకటేశం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, యశోద, రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ వెన్నమనేని శోభరవీందర్‌రావు, సర్పంచ్‌లు మునగాల సుధాకర్‌రావు, అనసూయఅంజయ్య, కార్యదర్శులు మాలతి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండలంలోని వల్లాల, చిత్తలూరు, బైరవునిబండ గ్రామాల్లో బుధవారం అధికారులు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. వల్లాలలో 1110, చిత్తలూరులో 1071, బైరవునిబండలో 669 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర రణీల, తహసీల్దారు పాల్‌సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, సర్పంచులు ఎస్‌కే.ఇంతియాజ్, మాదగోని జయమ్మ, దండ రేణుకఅశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు మాదగోని కవిత, ప్రమీల పాల్గొన్నారు.


మునుగోడు: రావిగూడెంలో దరఖాస్తులు తీసుకుంటున్న ఎంపీడీఓ